



# కరపత్రం

SINCE 2014

శనివారం మే 17 2025 | సంపుటి :0 | సంచిక :214 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4

# మునుపెన్నడూ ఇలా లేదు...






- రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగింది.
- భవిష్యత్తు అంచనాలు, అవసరాలకు తగినట్లుగా విద్యుత్ సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.
- రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు, రాబోయే పారిశ్రామిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారు.



హైదరాబాద్: గతంలో ఎన్నడూ లేనంతగా రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్ పెరిగిన నేపథ్యంలో భవిష్యత్తు అంచనాలు, అవసరాలకు తగినట్లుగా విద్యుత్తు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్రానికి వెల్లువెత్తిన పెట్టుబడులు, రాబోయే రోజుల్లో తెలంగాణలో జరగబోయే పారిశ్రామిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ ప్రణాళిక తయారు చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో కలిసి ఇంధన శాఖ ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ పలు కీలక సూచనలు చేశారు. పరిశ్రమలతో పాటు గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లు (%+జజ%), డేటా సెంటర్లు, మాస్ ట్రాన్స్‌పోర్టేషన్ (మెట్రో, ఎలక్ట్రికల్ వెహికిల్స్) దృష్టిలో ఉంచుకొని పునరుత్పాదక విద్యుత్‌పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. రానున్న రోజుల్లో విద్యుత్ అవసరాలను ముందస్తుగా అంచనా వేసి రోడ్‌మ్యాప్ సిద్ధం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల వచ్చే మూడేండ్లలో విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని అధికారులను అప్రమత్తం చేశారు. పేజి 2లో

## అంతర్జాతీయ సమాజం దృష్టికి పాక్ ఉగ్ర కుట్రలు తీసుకెళ్లే యోచనలో భారత్!



**ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదంపై భారత్ జరిపిన పోరాటాన్ని ప్రపంచ దేశాలకు వివరించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.**

ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నందుకు పాక్‌పై భారత్ ఇప్పటికే దౌత్య చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. ఆపరేషన్ సిందూర్ తర్వాత దాయాది పై ద్వైపాక్షికంగా ఒత్తిడి తెచ్చేందుకు భారత్ సిద్ధమైంది. ఈ క్రమంలోనే కేంద్రం పలు దేశాల రాయబారులు, విదేశాంగ మంత్రులకు ప్రత్యేక బ్రీఫింగ్ ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే ఉగ్రవాదంపై పాకిస్థాన్ పోషిస్తున్న పాత్రపై న్యూదిల్లీ వైఖరిని అంతర్జాతీయ సమాజానికి స్పష్టం చేయడానికి విదేశాలకు భారత ప్రతినిధి బృందాలను పంపేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. పేజి 2లో

## హైదరాబాద్‌లో నకిలీ భూపత్రాలు సృష్టించి విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

నకిలీ సర్టిఫికెట్లు విక్రయిస్తూ అక్రమ దందాకు పాల్పడుతున్న ముఠాను హైదరాబాద్ ఎల్బీనగర్ పోలీసులు అరెస్టు చేశారు.



2లో



### రైతులు ధాన్యాన్ని బయట అమ్ముకోవద్దు..

## ప్రతి గింజ కొంటాం

**రైతులు ధాన్యాన్ని బయట అమ్ముకోవద్దు..**
**ప్రతి గింజ కొంటాం: మంత్రి పొన్నం ప్రభాకర్**

కరీంనగర్: రైతులు ధాన్యాన్ని బయట అమ్ముకోవద్దని.. ప్రతి గింజ ప్రభుత్వమే కొంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం (మే 16) ధాన్యం కొనుగోళ్లపై సీఎస్, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా నిర్వహించారు. పేజి 2లో

## ట్యాంక్‌బండ్‌పై తిరంగా యాత్ర..

**పాల్గొనాలని ప్రజలకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పిలుపు**

- ప్రధాని మోదీ ఉగ్రవాదుల అంతు చూస్తున్నారు.
- పాక్‌తో పోరులో భారత సైన్యం చరిత్ర రాసే ప్రయత్నం చేసింది.
- భారత్‌పై దాడి చేస్తే ప్రతిదాడి ఎలా ఉంటుందో ఆపరేషన్ సిందూర్ ద్వారా నిరూపించాం.
- ఆపరేషన్ సిందూర్‌ను ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ బేస్ నుంచే విజయవంతం చేశారు.



మిగతాది 2లో

# మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై దర్యాప్తు చేయించగలరా..

మంత్రుల దగ్గర ఏ పని జరగాలన్నా.. ఏ ఫైల్ కదలాలన్నా డబ్బులు ఇవ్వాల్సిందేనని మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఎట్టకేలకు కొన్ని నిజాలు మాట్లాడినందుకు మంత్రి కొండా సురేఖకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కమీషన్ సర్కార్ నడిపిస్తోందని ఆయన ఆరోపించారు.

పేజి 2లో

## హరీశ్‌రావుతో కేటీఆర్ భేటీ.. తాజా పరిణామాలపై సుదీర్ఘ చర్చ



2లో

## భారత్ సమీపంలో చైనా గూఢచారి నౌక..

## పాక్‌కు సాయం చేసేందుకేనా?




2లో

# మునుపెన్నడూ ఇలా లేదు..

మొదటి పేజీ తరువాయి

భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మూడేండ్ల విద్యుత్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చెప్పారు.

గత ఏడాదితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ఈ సంవత్సరం విద్యుత్ డిమాండ్ పెరిగింది. అయినప్పటికీ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఈ ఏడాది విద్యుత్ డిమాండ్ అత్యధికంగా 17,162 మెగావాట్లకు చేరుకుంది. ఈ డిమాండ్ 2025-26 లో 18,138 మెగావాట్లు, 2034.35 నాటికి 31,808 మెగావాట్లకు పెరుగుతుందని, ఆ మేరకు అవసరాలు, అంచనాలను అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు.

ప్రధానంగా క్లీన్ ఎనర్జీ, పంప్డ్ స్టోరేజ్‌పైన దృష్టి సారించాలని సీఎం చెప్పారు. ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. కొత్తగా అమల్లోకి తెచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీపైన దృష్టి సారించాలి. విద్యుత్ ఉత్పత్తిలో ప్రఖ్యాతిగాంచిన ప్రపంచ దిగ్గజ సంస్థలకు అవకాశం ఇవ్వాలని సూచించారు. రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్, మెట్రో విస్తరణ, రైల్వే లైన్లు, ఇతర మాస్ ట్రాన్స్‌పోర్ట్‌ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు ఇతర కార్పొరేషన్ల విద్యుత్, కొత్తగా ఏర్పాటు చేయబోయే డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు కావాల్సిన విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలని చెప్పారు.

జీసీసీ హబ్?గా హైదరాబాద్ దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తోందని అన్నారు. భవిష్యత్తులో డేటా సెంటర్ల హబ్‌గా మారబోతుందని, హైదరాబాద్‌లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. అవుటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్‌లకు కావాల్సిన విద్యుత్ అవసరాలపైన హెచ్ఎండీఏ తో సమన్వయం చేసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేసుకోవాలి. విద్యుత్ లైన్ల ఆధునీకరణ పైన దృష్టి సారించాలి.

ఫ్యూచర్ సిటీలో టవర్లు, పోల్స్, లైన్స్ ఏవీ బహిరంగంగా కనిపించకుండా పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్‌ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా సెక్రెటేరియట్, నెక్లెస్ రోడ్, కేబీఆర్ పార్క్ వంటి ప్రాంతాల్లో ముందుగా ప్రయత్నించాలని చెప్పారు. 160 కిలోమీటర్ల అవుటర్ రింగ్ రోడ్ పొడవునా సోలార్ విద్యుత్ వినియోగించుకునే ప్రణాళిక ఉండాలని, జీహెచ్ఎంసీ పరిధిలోని ఫుట్‌పాత్‌లు, నాలాలపై సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు.

## భూమి కోసం రెండో రోజు కొనసాగిన నిరసన.....




**బెజ్జంకి, కరపత్రం ప్రతినిధి**

మోఖాపై లేని వ్యక్తికి అక్రమంగా తహసిల్దార్ పట్టా చేశారని పేర్కొంటూ బేగంపేట గ్రామానికి చెందిన కాంపల్లి మల్లయ్య అనే రైతు కుటుంబం బెజ్జంకి తహసిల్దార్ కార్యాలయం ముందు చేస్తున్న నిరసన రెండో రోజుకు చేరింది. తమకు దక్కాల్సిన 35 గుంటల భూమిని మోఖాపై లేని వారికి బదిలీపై వెళ్లిన తహసిల్దార్ అక్రమంగా నిబంధన ఉల్లంఘించి రిజిస్టర్ చేశారని పేర్కొంటూ నిరసన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికైనా కలెక్టర్ ఆర్ డి ఓ స్పందించి 35 గుంటల భూమిని తిరిగి మా పేరున బదలాయించాలని కోరుకుంటూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. రెండో రోజు నిరసన కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ సంఘీభావం తెలిపారు. సమస్యపై ఆరా తీశారు. న్యాయం జరిగేంత వరకు రైతు పక్షాన పోరాడుతామని తెలిపారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన తహసీల్దార్ సురేష్.



**ముస్తాబాద్ కరపత్రం ప్రతినిధి**

ముస్తాబాద్ మండలం లోని మోహిని కుంట గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇండ్లు కూలిపోయిన సంఘటన సమాచారం తెలుసుకున్న ముస్తాబాద్ తహసిల్దార్ సురేష్ మోహినికుంట గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించి కూలిపోయిన ఇండ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇండ్లు కూలిపోయిన బాధిత కుటుంబాలు అధైర్య పడవద్దని ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు ప్రభుత్వం అందించే ఇండ్లను మంజూరు చేయించడం గాని, లేదా నష్టపరిహారమైనా అందించడానికి పై అధికారులకు నివేదికను అందించి బాధిత కుటుంబాలకు సహాయం అందించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బండి లక్ష్మీపతి, రెవెన్యూ పరిశీలకులు రఘు ఉన్నారు.

## జన్మదిన సందర్భంగా ఆశ్రమంలో నిత్యావసర వస్తువుల పంపిణీ..



**కొడిమ్యాల కరపత్రం ప్రతినిధి**

కొండాపూర్ గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ కోలాపురం రమేష్ కుమారుడు కోలాపురం దావీద్ జన్మదినం సందర్భంగా శుక్రవారం రోజున రామడుగు మండలంలోని వెలిచాల ప్రశాంత్ భవన్ ఆశ్రమంలో 50 మంది బాల బాలికలకు నెలరోజుల కు సరిపోయే నిత్యవసర వస్తువులను కోలాపురం రమేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అమీరి శెట్టి సుధాకర్, పర్లపల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాస కార్యక్రమం అమలు పై సమావేశం



**కొడిమ్యాల కరపత్రం ప్రతినిధి**

కోడిమ్యాల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో స్వరూప ఆధ్వర్యంలో ఉల్లాస్ ప్రోగ్రాం కు సంబంధించినటువంటి మండల కోఆర్డినేషన్ మీటింగ్ శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఇందులో ఏపిఎం ఎంఈఓ ఎంపీడీవో మరియు అంగన్వాడి సూపర్వైజర్లు పాల్గొన్నారు . ఈ ఉల్లాస్ ప్రోగ్రాం యొక్క ముఖ్య ఉద్దేశం 15 సంవత్సరాల పైబడినటువంటి నిరక్షరాశులను అక్షరాస్యులుగా మార్చడమే ఈ ప్రోగ్రాం యొక్క ముఖ్య ఉద్దేశం ఇందులో భాగంగా 16 మే నుండి 31 మే వరకు గ్రామాల్లో సర్వే నిర్వహించి నిరక్షరాస్లను గుర్తించడం జరుగుతుంది. తదుపరి వారికి అక్ష రజ్ఞానం కలిగించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సమాజం దృష్టికి పాక్ ఉగ్ర కుట్రలు తీసుకెళ్లే యోచనలో భారత్!

మొదటి పేజీ తరువాయి

అందుకోసం వివిధ రాజకీయ పార్టీలతో ఓ బృందాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రతి ప్రతినిధి బృందంలో 5-6 మంది ఎంపీలు, ఒక విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారి, ప్రభుత్వ ప్రతినిధి ఉంటారు. మొత్తం ఎనిమిది గ్రూపులు 10 రోజుల వ్యవధిలో ఐదు దేశాలకు వెళ్తాయి. ఈ బృందాలకు కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ నేతృత్వం వహించే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. వీరు మే 22న భారతదేశం నుంచి వివిధ దేశాలకు బయలుదేరి జూన్ మొదటివారంలో తిరిగి వచ్చే అవకాశం ఉంది. ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్థాన్ ఏవిధంగా మద్దతు పలుకుతోందనే విషయాన్ని.. ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదంపై భారత్ జరిపిన పోరాటాన్ని పలు ఆధారాల ద్వారా విదేశాలకు వివరించనున్నట్లు సమాచారం. వారు ముఖ్యంగా ఐదు అంశాలకు ప్రపంచ దేశాలకు వివరిస్తారు.

**ఆపరేషన్ సిందూర్.. రక్షణ బడ్జెట్ రూ.50వేల కోట్ల పెంపు..!**

1. ఆపరేషన్ సిందూర్ చేపట్టడానికి కారణమైన పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలు
2. పాక్ బెదిరింపులకు ధీటుగా భారత్ ఆపరేషన్ సిందూర్‌ను ఎలా చేపట్టిందో వివరణ
3. భవిష్యత్తులో భారత్‌పై ఉగ్రదాడులు జరిగితే ప్రభుత్వం తీసుకునే చర్యలపై స్పష్టత
4. ఆపరేషన్ సమయంలో ఉగ్రవాద స్థావరాలను మాత్రమే కచ్చితంగా లక్ష్యంగా చేసుకొని దాడులు చేశామని, పౌరులకు ఎలాంటి హానీ చేయలేదని స్పష్టతనివ్వడం
5. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ..ఉగ్రవాదులకు సహకరించడంలో ఎన్నోఏళ్లుగా పాకిస్థాన్ అనుసరిస్తున్న పాత్రను.. దానివల్ల ప్రపంచదేశాలకు పొంచిఉన్న ముప్పును వివరించడంఈ విషయం గురించి కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీలతో చర్చలు జరుపుతోందని.. త్వరలో ఈ బృందాలను ఏర్పాటుచేసే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. సరిహద్దు ఉగ్రవాదం అంశంపై దేశ ఐక్యతను ప్రదర్శించడానికి చేసే ఒక సమష్టి ప్రయత్నంగా దీనిని అభివర్ణించాయి. ఈ బృందాలు విదేశీ ప్రభుత్వాలు, రక్షణ అధికారులు, మీడియా సంస్థలతో చర్చలు జరపనున్నట్లు తెలిపారు. గతంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు.. అటల్ బిహారీ వాజ్‌పేయిని ఎన్‌హెచ్‌ఆర్‌సీకి కి పంపడం వంటి విషయాలను ఆదర్శంగా తీసుకొని ఈ చర్యలకు సమాయత్తమవుతున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.నాడు వాజ్‌పేయిని ఐరాసకు పంపిన పీవీ..1994లో భారత్- పాకిస్థాన్ తీవ్ర ఉద్రిక్తతలను ఎదుర్కొన్న సమయంలో జమ్మూకశ్మీర్‌లో జరిగిన మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించి ఇస్లామాబాద్.. యూఎన్ మానవ హక్కుల కమిషన్ లో ఒక తీర్మానాన్ని సమర్పించడానికి సిద్ధమయ్యింది. దీంతో అప్పటి భారత ప్రధాని పీవీ నరసింహారావు పాక్‌పై దౌత్య వ్యూహాన్ని అమలుచేశారు. ఇరుదేశాల మధ్య పరిస్థితులను అక్కడి అధికారులకు వివరించడానికి ఐరాస వద్దకు భారత్ నుంచి బహుళ పార్టీల ప్రతినిధుల బృందాన్ని పంపారు. దీనికి దివంగత భాజపా నేత అటల్ బిహారీ వాజ్‌పేయీ నాయకత్వం వహించారు. అప్పటి విదేశాంగ సహాయ మంత్రి సల్మాన్ ఖుర్షీద్, ఫరూక్ అబ్దుల్లా ఇందులో సభ్యులుగా ఉన్నారు. ఆ సమయంలో యూఎన్‌లో భారత రాయబారిగా ఉన్న హమీద్ అన్సారీ కూడా కీలక పాత్ర పోషించారు. వీరంతా కలిసి యూఎన్‌లో పాకిస్థాన్ ఆరోపణలను సమర్థవంతంగా ఎందుర్కొంటూ.. ఆ దేశం చేసిన తీర్మానాన్ని సమర్థవంతంగా పరిష్కరించారు. దీంతో ఇస్లామాబాద్ తన తీర్మానాన్ని ఉపసంహరించుకుంది.

## భారత్ సమీపంలో చైనా గూఢచారి నౌక.. పాక్‌కు సాయం చేసేందుకేనా?

మొదటి పేజీ తరువాయి

ఆపరేషన్ సిందూర్ తర్వాత హిందూ మహా సముద్రంలో చైనా గూఢచారి నౌక ద యాంగ్ యి హావో కదలికలు కనిపించాయి.

ఇంటర్నెట్‌డెస్క్: పాకిస్థాన్ సహా, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసేందుకు మన బలగాలు ఆపరేషన్ సిందూర్ ను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ జరిగిన వెంటనే భారత జలాల్లో చైనాకు చెందిన గూఢచారి నౌక 'Da Yang Yi Hao కదలికలు కనిపించడం చర్చనీయాంశమైంది. ఇది పాక్-చైనా బంధాన్ని తెలిపేలా ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు జాతీయ మీడియా కథనం రాసుకొచ్చింది .'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో చైనా నౌక భారత జలాలకు సమీపంలో సంచరించడం పలు అనుమానాలకు తావిచ్చింది. మన సముద్ర జలాల్లోని భారత నౌకల కదలికలు, నిఘా, ప్రతిస్పందన సామర్థ్యాన్ని, జలాంతర్గాముల కదలికలను హైడ్రోగ్రాఫిక్ పరికరాల సాయంతో చైనా పసిగట్టే అవకాశం ఉందని ఆ వర్గాలు వెల్లడించాయి. ఆపరేషన్ సిందూర్ తర్వాత అరేబియా సముద్రం, హిందూ మహాసముద్రంలో ఉత్తరం వైపు మన నౌకాదళం అత్యంత అప్రమత్తమైన సంగతి తెలిసిందే. ఐఎన్ఎస్ విక్రాంత్ , బ్రహ్మోస్ క్షిపణులతో కూడిన యుద్ధ నౌకలు, జలాంతర్గాములను మోహరించింది.ఆ గూఢచారి నౌకకు ఉన్న అధునాతన సెన్సర్లతో ఐఎన్ఎస్ విక్రాంత్ సహా భారత యుద్ధ నౌకల కదలికలను పసిగట్టేందుకు వీలుంది.పాక్‌కు తమ మద్దతు ఉందని సంకేతాలు పంపేందుకు, నిఘా సమాచారాన్ని సేకరించేందుకు ఈ మోహరింపు ఉపయోగించుకొని ఉండొచ్చని అనుమానాలు. ఒకవేళ పాకిస్థాన్‌లోని కరాచీపై భారత్ దాడి చేసేందుకు సన్నాహాలు చేస్తే, వాటిని ముందుగానే పసిగట్టి, సదరు సమాచారాన్ని పాకిస్థాన్‌కు తెలియజేసేలా ఈ మోహరింపు ఉండి ఉండొచ్చు.చైనా ప్రతిష్ఠాత్మక బెల్ట్ అండ్ రోడ్ ఇన్షియేటివ్ (బీఆర్ఐ) కింద చైనా-పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ నిర్మాణం జరుగుతోంది. పాక్ ఆక్రమిత కశ్మీర్ మీదుగా సీపెక్ ప్రాజెక్టు చేపట్టడంపై భారత్ మొదట్నుంచీ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తంచేస్తోంది. ఈ ప్రాజెక్టు పనులు పూర్తి కావాలంటే పాక్‌లో రాజకీయంగా, ఆర్థికంగా స్థిరమైన పరిస్థితులు ఉండటం డ్రాగన్‌కు అత్యంత కీలకం. అది కూడా నిఘా వెనక కారణం కావొచ్చు.ఈ నౌక భారత నౌకాదళ విభాగాల మధ్య కమ్యూనికేషన్‌ను అడ్డంకులు సృష్టించగలదు.యాంటీ సబ్‌మెరైన్ వార్‌ఫేర్‌లో కీలకమైన జలాంతర్గాముల రాకపోకలను ఇది మ్యాప్ చేయగలదు. అలాగే ఇక్కడ సేకరించిన సమాచారాన్ని పాక్‌లో నిర్మించాలనుకుంటున్న మిలిటరీ లాజిస్టిక్స్ బేస్ కోసం ఉపయోగించుకోవచ్చు.హిందూ మహాసముద్రంలో ఇలా చైనా నౌకల కదలికలు ఉండటం ఇదే తొలిసారి కాదు. 2024లో యువాన్ వాంగ్-6 వంటి నౌకలను మోహరించింది. ఈ ప్రాంతంతో భారత ఆధిపత్యాన్ని సవాలు చేసే లక్ష్యంగానే ఈ చర్యలు ఉన్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది.

## ట్యాంక్‌బండ్‌పై తిరంగా యాత్ర..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ప్రధాని మోదీ ఉగ్రవాదుల అంతు చూస్తున్నారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. పాక్‌తో పోరులో భారత సైన్యం చరిత్ర రాసే ప్రయత్నం చేసిందని పేర్కొన్నారు. భారత్‌పై దాడి చేస్తే ప్రతిదాడి ఎలా ఉంటుందో ఆపరేషన్ సిందూర్ ద్వారా నిరూపించామని చెప్పారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. భాజపా నిర్వహించే తిరంగా యాత్రలో అందరూ పాల్గొనాలని కోరారు.

"ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ బేస్ నుంచే ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసింది. పాక్ ఆర్మీకి చెందిన 11 కీలకమైన స్థావరాలను మన దేశ సైనికులు ధ్వంసం చేశారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో శనివారం సాయంత్రం ట్యాంక్‌బండ్ వద్ద తిరంగా యాత్ర నిర్వహిస్తున్నాం. అంబేడ్కర్ విగ్రహం నుంచి మిలటరీ ట్యాంక్ వరకు ఈ యాత్ర ఉంటుంది. అనేక మంది ప్రముఖులు ఈ యాత్రలో పాల్గొనబోతున్నారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తున్న ఈ తిరంగా యాత్రలో ఎమ్మెల్యేలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలి"అని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## హరీశ్‌రావుతో కేటీఆర్ భేటీ.. తాజా పరిణామాలపై సుదీర్ఘ చర్చ

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్.. మాజీ మంత్రి హరీశ్‌రావు నివాసానికి వెళ్లి ఆయనతో సమావేశమయ్యారు. అనారోగ్యంతో ఉన్న హరీశ్‌రావు తండ్రి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. అనంతరం తాజా పరిణామాలు, రాజకీయ పరిస్థితులపై ఇరువురి మధ్య దాదాపు రెండు గంటల పాటు చర్చ జరిగినట్టు సమాచారం. సామాజిక మాధ్యమాల్లో తనపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఇటీవల ఖండించిన హరీశ్‌రావు.. అధినేత కేసీఆర్ మాట ప్రకారమే నడుచుకుంటానని స్పష్టం చేశారు. కేటీఆర్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగించినప్పటికీ తాను సహకరిస్తానని చెప్పారు. తనపై కుట్రలు చేస్తున్నారని, సమయం వచ్చినప్పుడు బయటపెడతానని ఎమ్మెల్సీ కవిత ఇటీవల వ్యాఖ్యానించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కేటీఆర్, హరీశ్‌రావు భేటీ ప్రాధాన్యం సంతరించుకొంది.

## మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై దర్యాప్తు చేయించగలరా..

మొదటి పేజీ తరువాయి

దురదృష్టవశాత్తూ ఇది బహిరంగంగా రహస్యంగానే ఉందని వ్యాఖ్యానించారు.

ఈ 30 శాతం కమీషన్ ప్రభుత్వంలో కమీషన్లు లేనిదే మంత్రులు ఏ ఫైల్ మీద సంతకం పెట్టడం లేదని మంత్రి కొండా సురేఖ బహిరంగంగానే చెప్పారని కేటీఆర్ అన్నారు. సచివాలయం ముందే కాంట్రాక్టర్లు ధర్నాకు దిగడం ఈ అవినీతి బాగోతాన్ని బట్టబయలు చేస్తుందని చెప్పారు. మంత్రి కొండా సురేఖ తెగించి కమీషన్లు తీసుకుంటున్న మంత్రుల పేర్లను బయటపెట్టాలని కోరారు. మంత్రి కొండా సురేఖ చేసిన అవినీతి ఆరోపణలపై దర్యాప్తునకు ఆదేశించగలరా అని రేవంత్ రెడ్డి, రాహుల్‌గాంధీని ప్రశ్నించారు.

రేవంత్ పాలనలో మంత్రుల వద్ద ఫైల్ కదలాలంటే ఖచ్చితంగా ముడుపులు అందాల్సిందేనని స్వయంగా బయటపెట్టిన మంత్రి కొండా సురేఖ!

## రైతులు ధాన్యాన్ని బయట అమ్ముకోవద్దు.. ప్రతి గింజ కొంటాం

మొదటి పేజీ తరువాయి

ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి పొన్నం మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రాష్ట్రవ్యాప్తంగా సన్న, దొడ్డు వడ్లు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని చెప్పారు.

అధిక తూకం లేకుండా, ధాన్యం తరలింపుకు రవాణా ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవడంతో పాటు పేమెంట్ ఆలస్యం లేకుండా వెంటవెంటనే రైతుల అకౌంట్లో పడేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రైతులకు ఇబ్బంది కలిగితే సంబంధిత టోల్ ఫ్రీ నెంబర్?కి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సీజన్లో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేశామన్నారు. పంటలు ఎండిపోకుండా విద్యుత్, నీటి సరఫరా చేశామని.. మాది రైతుల ప్రభుత్వమని పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో నకిలీ భూపత్రాలు సృష్టించి విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

మొదటి పేజీ తరువాయి



హైదరాబాద్: నకిలీ సర్టిఫికెట్లు విక్రయిస్తూ అక్రమ దందాకు పాల్పడుతున్న ముఠాను హైదరాబాద్ ఎల్బీనగర్ పోలీసులు అరెస్టు చేశారు. ఆరుగురిని అరెస్టు చేయగా.. మరో ఏడుగురు పరారీలో ఉన్నారని తెలిపారు. భానుప్రకాశ్, సాగరిక దంపతులు సరూర్‌నగర్ మున్సిపల్ కార్యాలయం ఎదురుగా సాత్విక్ ఎంటర్‌ప్రైజెస్ పేరుతో నోటరీ షాపు నిర్వహిస్తున్నారు. అధిక డబ్బుల కోసం ఆశపడి నకిలీ బర్త్, ఇన్‌కమ్, క్యాస్ట్ సహా భూమి క్రయవిక్రయాలకు సంబంధించిన ఫేక్ డాక్యుమెంట్లు, ఫోర్జరీ పత్రాలు సృష్టించే వారని రాచకొండ సీపీ సుధీర్‌బాబు తెలిపారు. ఇందుకోసం నిందితులు కొందరు వ్యక్తులతో చేతులు కలిపి ఓ వ్యవస్థనే ఏర్పాటు చేశారని వెల్లడించారు. గత తొమ్మిదేళ్లుగా ఈ దందా సాగుతున్నట్లు గుర్తించామన్న సీపీ..

# ప్రజాస్వామ్య పోరాటంతోనే మళ్లీ వెలుగులు....

- 40ఏండ్లు అవకాశం ఇస్తే ఏం చేసిండ్లో ఆలోచించాలే
- ఏసీపీ ఆఫీస్‌లో నోట్ల సంచులిస్తేనే పోస్టింగ్‌లు
- పోలీస్ స్టేషన్‌లకు కాంగ్రెస్‌పార్టీ బోర్డులు పెడుతాం
- 16నెలలైనా రొంపికుంట 16పైసల పని చేయలే
- మానీఫెస్టో చైర్మన్‌గా ఒక్క పథకంలో మార్పు తీసుకురాలే
- ఊకదంపుడు మాటలకు భయపడేది లేదు
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్






**మంథని, కరపత్రం ప్రతినిధి**

ప్రజాస్వామ్య పోరాటంతోనే మంథని నియోజవకర్గానికి మళ్లీ వెలుగులు రావాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. గురువారం కమాన్‌పూర్ మండలం రొంపికుంట గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పుట్టిన రోజు సందర్భంగా ప్రజాస్వామ్య పోరాటానికి శ్రీకారం చుట్టారు. ముందుగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, ఆలయం లో పూజలు నిర్వహించి ,కేక్ కట్ చేసిన అనంతరం ప్రజాస్వామ్య పోరాట లోగో ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజాస్వామ్య పోరాటానికి రొంపికుంట గ్రామం నుంచే శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. అయితే 2009లో తాను నియోజకవర్గ ప్రజలకు తెలియకపోయినా ఆనాడు ఎమ్మెల్యేగా పోటీ చేస్తే 52వేల ఓట్లు వచ్చాయన్నారు.నియోజకవర్గంలో చీకటి పాలనను అంతం చేయడానికి 2007లో తాను అడుగులు వేశానని, ఆనాడు అనేక నిర్బంధాలు, కష్టలు ఎదురైనా అనేక మంది తన అడుగులో అడుగులు వేస్తూ ముందుకు వచ్చారన్నారు. అయితే నియోజకవర్గం గురించి పూర్తిగా తెలియదో అప్పటి వరకు ప్రజాస్వామ్యం ముందుకు సాగదని ఆయన అన్నారు. రొంపికుంట గ్రామం ఒకప్పుడు మండల హెడ్ క్వార్టర్‌గా ఉండేదని, కరీంనగర్, పెద్దపల్లి రైల్వే స్టేషన్, నేషనల్ హైవేకు అతి సమీపంలోనే ఉందని, ఇక్కడ ఎంతో మంది చదువుకుని చైతన్యవంతులు ఉన్నారని, ఇక్కడి నుంచే చైతన్యం మొదలు కావాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించకపోతే చీకటి పాలనను అంతం చేయలేమన్నారు. 40ఏండ్లుగా ఒకే కుటుంబానికి ఓట్లు వేసి అవకాశం ఇస్తే ఏం చేశారని ఆలోచన చేయాలన్నారు. మన ఓటుతో ఆ కుటుంబానికి మేలు జరుగుతుందే తప్ప మనకు ఏమీ జరుగడం లేదన్నారు. ఇంత సమీపంలోనే ఉన్న రొంపికుంట గ్రామానికే మేలు జరుగకపోతే వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ, అగ్రవర్ణాల్లోని పేదలకు ఏ విధంగా మేలు జరుగుతుందని ఆలోచన చేయాలన్నారు. ఓటు వేసే ముందు ఆలోచన చేయాలని, ఆలోచించకుండా ఓట్లు వేస్తే ప్రమాదమని ముందే చెప్పినా ఫలితం దక్కలేదన్నారు. కేవలం ఓట్లు వస్తే నోట్ల కట్టలతో వచ్చి గెలిచి మళ్లీ నోట్లు సంపాదించుకునే ఆలోచనలోనే ఉన్నారే కానీ ఇక్కడ ప్రజలకు మేలు చేయాలని చూడటం లేదని, 16నెలలు గడిచినా రొంపికుంటలో 16పైసల పని జరుగలేదని ఆయన అన్నారు. అంతేకాకుండా రొంపికుంట గ్రామంలో ఉన్నత విద్యను అభ్యసించిన ఏ ఒక్కరికైనా ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించారా అని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల ఓట్లతో గెలిచి అధికారంలోకి వచ్చిన తనలాంటి వాళ్లను ఎలా అణిచివేయాలనే చూస్తున్నారని ఆయన గుర్తు చేశారు. 2009 నుంచి 2023వరకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తనకు మైనస్ ఇచ్చి ఆ కుటుంబానికి మద్దతు తెలిపిన రొంపికుంట గ్రామంలో మొదలైన ప్రజాస్వామ్య పోరాటం అసెంబ్లీ ఎన్నికల వరకు కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఆనాడు ఎన్నికల సమయంలో మంథని ఎమ్మెల్యే తానే మానీఫెస్టో కమిటి చైర్మన్ అని అన్ని హామీలు అమలు చేస్తామని అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. కాపు సామాజిక వర్గం నుంచి తాను ఎదగానని, ఆ కాపుదనపోళ్ల కాడికి పోయి వారిని మభ్యపెట్టాడని ఆయన గుర్తు చేశారు. మానీఫెస్టోలో చెప్పిన పథకాలను అమలు చేయాలని తాము డిమాండ్ చేస్తూ ప్రశ్నిస్తే తమపై అక్రమ కేసులు పెట్టారని, మహాముత్తారం, రామగిరి, మంథని, కమాన్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లలో కేసులు నమోదు అయ్యాయని, మరికొందరు నాయకులపై రౌడీషీట్లు ఓపెన్ చేశారన్నారు.తాను ఏం చేశానని కేసులు పెట్టారని పోలీసులను ప్రశ్నించారు. పదేళ్ల కాలంలో ఎవరిపైనా తాము కేసులు నమోదు చేయలేదని, ఎవరు ధర్నా చేసినా ఆందోళనలు చేసినా కేసులు పెట్టించలేదన్నారు.కానీ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే ఆనాడు పోలీసులు పని చేస్తలేరని, కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ప్రచారం చేసి బదనాం చేశారన్నారు. కానీ ఈనాడు నియోజకవర్గంలో పోలీస్‌స్టేషన్‌లు పని చేయడం లేదని, గోదావరిఖని ఏసీపీ కార్యాలయం నుంచే నడుస్తున్నాయన్నారు. ఏసీపీ ఆఫీస్‌లో నోట్ల సంచులు ముడితేనే పోస్టింగ్‌లు ఇస్తున్నారని, మాజీ ఎమ్మెల్యేపై కేసులు పెట్టేందుకే ఇక్కడ పోస్టింగ్‌లు ఇప్పిస్తున్నారని ఆయన వివరించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన పోలీసులే అక్రమ కేసులు పెడితే ఎలా అని ఆయన ప్రశ్నించారు. పోలీసులు పద్దతి మార్చుకోకపోతే పోలీస్‌స్టేషన్‌లకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలని బోర్డులు పెట్టాల్సి వస్తుందని, ఆ పరిస్థితిని తీసుకురానిచ్చుకోవద్దన్నారు. మానీఫెస్టో కమిటి చైర్మన్‌గా, ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితంగా ఉండే మంథని ఎమ్మెల్యే ఏ ఒక్క పథకంలో మార్పు తీసుకురాలేదని, ఆనాడు చెప్పివన్నీ అధికారం కోసం ఆడిన అబద్దాలేన్నారు. నిమ్స్ ఆస్పత్రిలో మినహ ఏ ఆస్పత్రిలోనైనా ఎవరికైనా ఎల్ఓసీ ఇప్పించారా అని ఆయన ప్రశ్నించారు. తండ్రి ఆశయాల సాదన అంటూ పదే పదే చెప్తున్న మంథని ఎమ్మెల్యే తన తండ్రి పేరు ఏర్పాటు చేసిన శ్రీపాద ట్రస్టు ద్వారా పేదలకు ఎందుకు సేవలు చేయడం లేదన్నారు. కాటారంలో ఓ ఎస్సీ బిడ్డ మెడిసిన్ సీట్‌కు ఫీజు కట్టలేని స్థితిలో ఉన్నానని మొరపెట్టుకుంటుంటే ట్రస్టు ద్వారా సాయం ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. తనకు ఈనాడు 72వేల మంది ప్రజల ఆశీర్వాదం ఉందని, 40వేల మంది కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ కుటుంబం ఉందని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మంథని ఎమ్మెల్యే ఊకదంపడు మాటలకు భయపడేది లేదన్నారు. తండ్రి తర్వాత తమ్ముడు, కొడుకు ఇలా వారసులవ్వడం కాదని,ఈ మట్టిలో పుట్టిన బిడ్డను ఎమ్మెల్యే చేయాలన్నదే ఈ ప్రజాస్వామ్య పోరాటమని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## ప్రభుత్వ టీచర్ పై కేసు నమోదు

**కొడిమ్యాల కరపత్రం ప్రతినిది**



PROCEEDINGS OF THE DISTRICT EDUCTIONAL OFFICER::JAGTIAL DIST
Present: Sri K. Ramu., M.A.,B.Ed.,

Rc.No.2420/A3/2025 Dated:16.05.2025

Sub: Public Services - Misconduct and Misbehaviour of Sri G.Mahesh, SGT, ZPHS Donoor Mdl: Dharmapuri Dist: Jagtial with Sri K. Ramesh, SGT, MPPS Donoor Mdl: Dharmapuri and Mandal Educational Officer, Dharmapuri - Placed under suspension - Orders - Issued.

Ref: Report of MEO, Dharmapuri Dated: 28.04.2025
--ooOOoo--

ORDER:

The Mandal Educational Officer, Dharmapuri vide reference cited has stated that, Sri G. Mahesh, SGT, ZPHS Donoor Mdl: Dharmapuri has misbehaved with Sri K. Ramesh, SGT, MPPS Donoor Mdl: Dharmapuri who worked as State Resource Person during the " AI Programme" held on 21.04.2025 at ZPHS Donoor Mdl: Dharmapuri and Sri G. Mahesh, SGT, ZPHS Donoor Mdl: Dharampuri is polluting the school atmosphere using unparliamentary language and also misbehaved with the Mandal Educational Officer, Dharmapuri which shows his misconduct/misbehavior and also violated the conduct rules 1964.

And whereas disciplinary proceedings against Sri G. Mahesh, SGT, ZPHS Donoor Mdl: Dharmapuri Dist: Jagtial is contemplated.

And whereas the undersigned (Appointing authority) after careful consideration of the available material and having due regard to the circumstances of the case is satisfied that it is necessary to place Sri G. Mahesh, SGT, ZPHS Donoor Mdl: Dharmapuri Dist: Jagtial under suspension.

Now, therefore in exercise of the powers conferred by the Sub rule (1) of Rule 8 of Telangana Civil Services (CCA) Rules 1991, the undersigned (appointing authority) hereby place the said Sri G. Mahesh, SGT, ZPHS Donoor Mdl: Dharmapuri Dist: Jagtial under suspension and he shall continue to be under suspension until the conclusion of the disciplinary proceedings / termination of all proceedings relating to the charges.

It is further ordered that during the period of this order remains in force, the headquarter of Sri G. Mahesh, SGT, ZPHS Donoor Mdl: Dharmapuri Dist: Jagtial shall be at Donoor and the said Sri G. Mahesh, SGT, ZPHS Donoor Mdl: Dharmapuri Dist: Jagtial shall not leave the head quarter without obtaining prior permission of the undersigned. The incumbent is sanctioned subsistence allowance under F.R. 53(I) (ii) (a) as per rules.

District Educational Officer (FAC)
Jagtial.

To
Sri G. Mahesh, SGT, ZPHS Donoor Mdl: Dharmapuri Dist: Jagtial through the Headmaster, ZPHS Donoor Mdl: Dharmapuri Dist: Jagtial.
Copy to the Headmaster, ZPHS Donoor Mdl: Dharmapuri Dist: Jagtial with a request to handover the said order to the individual and obtain proper acknowledgement.
Copy to Mandal Educational Officer, Dharmapuri.

ప్రభుత్వ ఉపాధ్యాయుడి పై కేసు నమోదు జరిగింది. శుక్రవారం దోనూర్ జడ్పీహెచ్ఎస్ లో పి టి ఎం సమావేశం నిర్వహించినారు. ఇట్టి సమావేశంలో జడ్.పి.హెచ్.ఎస్ ఎంపీపీ ఎస్ కు చెందిన ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సంయుక్తంగా పాల్గొన్నారు. సమావేశం ముగిసిన అనంతరం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు మాట్లాడుకొనుటగా దోనూరు జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఎస్ జి టి గడిపెల్లి మహేష్ అను అతను దోనూరు ఎంపీపీఎస్ లో పనిచేస్తున్న ఎస్ జి టి కాసెట్టి రమేష్ ను ధర్మపురి ఎం ఈ ఓ అయినా సీతా లక్ష్మీని లను చేతులతో కొట్టి అసభ్య పదజాలంతో తిట్టినాడు. సీతా లక్ష్మీ గతంలో అతని ప్రవర్తపైన సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినారు దానిని మనసులో పెట్టుకొని అతడు ఈరోజు ఈ చర్యకు పాల్పడినరని మీ అంతు చూస్తాను చంపుతా అని బెదిరించినాడు అని ఏం ఈ ఒ సీతా లక్ష్మి ధర్మపురి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. జరిగిన సంఘటన పై కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేయటం జరుగుతుందనీ ఎస్సై తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లు , పిఎంఎవై , రేషన్ కార్డు లబ్దిదారుల వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేసే ప్రక్రియ వేగవంతం చేయాలి




-ఆదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ

**యైటీంక్లయిన్ కాలనీ కరపత్రం ప్రతినిది**

ఇందిరమ్మ ఇండ్లు , పిఎంఎవై , రేషన్ కార్డు లబ్దిదారుల వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేసే ప్రక్రియ వేగవంతం చేయాలనీ ఆదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జే.అరుణశ్రీ అధికారులకు సూచించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో వార్డు అధికారులతో శుక్రవారం ఆయా ధరఖాస్తుల పరిశీలనా ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ దారిద్ర్య రేఖకు దిగువన వున్న వారికే ఆయా పథకాల ద్వారా లబ్ది చేకూరేలా వార్డు అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి నమోదు చేయాలని అన్నారు. రాబోయే వర్షాకాలం దృష్ట్యా డివిజన్ లలో పూడిక తో నిండిన కాలువల వివరాలు , మొక్కలు నాటడానికి అనువైన స్థలాలు గుర్తించి నివేదిక ఇవ్వాలని వార్డు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హన్మంత రావు నాయక్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీ కేవలం 50 రూపాయలు మాత్రమే

- ఇది చాలా అన్యాయం
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్



**మంథని, కరపత్రం ప్రతినిది**

మంథని మండలం దుబ్బ పల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ ప్రదేశాన్ని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘటకే కార్యదర్శి బూడిద గణేష్ శుక్రవారం సందర్శించారు. ఆయన కూలీలతో సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా మాట్లాడుతూ కూలీలు ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు పనిచేసిన రోజు కూలి కేవలం 50 రూపాయలు మాత్రమే పడుతుందని కూలీలు అసహనం వ్యక్తం చేశారని తెలిపారు. ఇది చాలా అన్యాయమన్నారు. బిజెపి ప్రభుత్వం కూలీలను నట్టేట ముంచుతుందని విమర్శించారు. వేసవికాలంలో ఎంతో కొంత ఆర్థికంగా ఊరట నిస్తుందని ఆశించి ఉపాధి పనికి వస్తే కూలి గిట్టుబాటు కాకపోతే నిరుపేద కూలీలు ఎలా బ్రతుకుతారని ప్రశ్నించారు. కూలీల అవస్థలకు మోడీ ప్రభుత్వ విధానాలే కారణమని నిలదీశారు సంబంధిత అధికారులు స్పందించి ప్రతి కూలికి కూలి పడే విధంగా చర్యలు తీసుకోవాలని బకాయి వేతనాలు విడుదల చేయాలని పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని కూలీలకు బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు అలాగే ఈనెల 20న ఉపాధి హామీ సమస్యల పరిష్కారం కొరకు జిల్లా మండల కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమాల్లో ఉపాధి కూలీలు పాల్గొనాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



**చందుర్తి, కరపత్రం ప్రతినిది**

చందుర్థి: సనుగుల గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటా తిరిగి గ్రామ ప్రధాన కూడల్లలో జన సంచారం ఉన్నచోట గ్రామస్తులకు ప్రభుత్వ పాఠశాలల యొక్క విశిష్టతను నాణ్యమైన విద్యను అందించే విదానాన్ని తెలియజేషారు ఇందులో ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ మాట్లాడుతూ ప్రభుత్వం మరియు పాఠశాల విద్యాశాఖ కార్యదర్షి యోగితారాణా గారి ఆదేశానుసారం గ్రామ ప్రధాన కూడలిలో ప్రభుత్వ పాఠశాలల యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ విద్యార్థులకు విశాలమైన తరగతి గదుల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో అర్హత కలిగి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో భోదన అందిస్తున్నామని చిన్న చిన్న వాహనాల్లో పిల్లల్ని నిద్రలేవక ముందే ఎక్కడికో సుదూర ప్రాంతాలకు పంపి అలసిపోయి వచ్చిన పిల్లలు సరీగా చదవలేరని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని ప్రభుత్వ పథకాలైన ఉచిత పుస్తకాలు ఉచిత రెండు జతల యూనిఫాం ఫీజులు లేని విద్యను అందిస్తున్నామని కావున ఎక్కువ మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరగా ప్రభుత్వ పాఠశాలలో మా పిల్లల్ని చేర్పిస్తామని గ్రామస్తులి అన్నారు ఈ కార్యక్రమంలో జవ్వాజి నాగరాజు శెనిగరపు స్వామి మల్యాల పర్శరాములు మల్యాల సురేందర్ స్వామి గౌడ్ ప్రదీప్ కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు

## రెవెన్యూ మంత్రి వర్యులు పొంగులేటిలిశ్రీనివాస్లిరెడ్డివాక్యాలు...

- ధరణి దొరల చట్టం.. భూ భారతి పేదల చట్టం.




**రుద్రంగి, కరపత్రం ప్రతినిది**

పేదల కళలను నెరవేర్చడం కోసం కొన్ని వేల మంది మెదవులతో ఏర్పాటు చేసిన ఈ భూ భారతి.అంబేద్కర్ జన్మదినం రోజు పురస్కరించుకొని ఈ భూ భారతి చట్టం తెచ్చాము.తాళిని తాకట్టు పెట్టి భూ సమస్యల పరిష్కారం కోసం తిరుగారు అయిన కాలేదు.అవ్వన్నీ భూ భారతి లో పరిష్కారం అవుతుంది.రిజిస్ట్రేషన్ లో సరిహద్దులలో పాటు సర్వేయర్ తో కొలతలతో ప్లాన్ జాతచేయడం జరుగుతుంది.కొలతలతో మీ పాసు బుకులో ప్రింట్ చేస్తాము.జూన్ 2 తారికి వరకు లైసెన్స్ సర్వేర్లను ఎంపిక చేస్తున్నాము.ప్రతి గ్రామానికి విఆర్‌వి, విఆర్‌ఓ లు ఉండేవారు ఆనాటి దొర వారి రాత్రి నిర్ణయాలకు గ్రామాలకు అధికారి లేకుండా పోయారు.జూన్ 2 తారికి నాడు ముఖ్యమంత్రి చేతుల మీద పరిష్కారం జరిగే వాటిలో రుద్రంగి గ్రామము ఉంది.ఆగస్టు 15 నాటికి భూమి సమస్యలు పూర్తిగా పరిష్కారం అవుతుంది.ఇంకా ఏమన్నా ఉంటే ఆ తరువాత కూడ పరిస్కరిస్తాము.ఈ ప్రాంతానికి 1750 ఇందిరమ్మ ఇండ్ల ఇవ్వడానికి హామీ ఇచ్చారు. 2 లక్షల ఇండ్లు నిర్మించడానికి శ్రీకారం చుట్టాము.మీ నియోజకవర్గం అభివృద్ధి కోసం మీ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తహతహలాడుతుండు.ఏ అధికారి ఈ భూ భారతి విషయంలో రైతులను ఇబ్బంది పెడితే ఊరుకుండే లేదని హెచ్చరించారు.57 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చుటకు ప్రభుత్వం ముందుదన్నారు.సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ కు నూతనంగా స్వంత బిల్డింగ్ కు నిధులు మంజూరుకు హామీ

# పెరిక కుల అభివృద్ధికి తోడుగా ఎమ్మెల్యే పాయల శంకర్ హామీ

కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి



పెరిక కుల అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర స్థాయిలో చర్యలు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్న రాష్ట్ర పెరిక సంఘం నాయకులు ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్‌ను హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోకాపేటలో నిర్మాణంలో ఉన్న పెరిక ఆత్మగౌరవ భవనం, విద్యార్థుల వసతి గృహాల నిర్మాణాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర పెరిక సంఘం అధ్యక్షులు మద్దా లింగయ్య, కోకాపేట భవన నిర్మాణ కమిటీ చైర్మన్ గటిక విజయ్ కుమార్, సంఘం అసోసియేట్ అధ్యక్షుడు సుంకరి ఆనంద్, కోశాధికారి దొంగరి మనోహర్, వైస్ చైర్మన్ చుంచు ఉషన్న, ప్రధాన కార్యదర్శి కుంచాల శ్రీనివాస్, వసతి గృహ ప్రధాన కార్యదర్శి అచ్చ రఘు కుమార్ తదితరులు పాల్గొన్నారు. కోకాపేటలో నిర్మించనున్న ఆత్మగౌరవ భవనానికి అవసరమైన నిధుల విడుదలలో ప్రభుత్వ స్థాయిలో తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే పాయల శంకర్ హామీ ఇచ్చారు. అంతేకాక, ఈ భవన నిర్మాణానికి తనవంతుగా విరాళం కూడా అందించనున్నట్లు తెలిపారు. పెరిక విద్యార్థుల కోసం నిర్మించనున్న వసతి గృహాల విషయంలో కూడా పూర్తి మద్దతు ఇస్తానని చెప్పారు. ఈ సందర్భంగా చెవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిని ఫోన్‌లో సంప్రదించిన ఎమ్మెల్యే శంకర్, ఆత్మగౌరవ భవన నిర్మాణానికి ఎంపీ నిధుల నుంచి సహాయం అందించాలని కోరారు. దీనికి ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. పెరిక కుల అభివృద్ధి కోసం ప్రభుత్వం, కుల సంఘాలు కలిసి పనిచేయాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. తాను సంఘ నాయకులతో కలసి కులస్తుల అభ్యున్నతికి ప్రతి విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ భేటీతో కోకాపేట భవన నిర్మాణం, వసతి గృహాల అభివృద్ధిలో కీలక ముందడుగు పడే అవకాశం కనిపిస్తోంది.

# పందిళ్ళపల్లి మత్స్య సహకార సొసైటీ అక్రమాలను అరికట్టాలి

- సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు, కమిటీని రద్దు చేయాలి
- కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు చేస్తున్న మత్స్య శాఖ ఏడి
- విలేకరుల సమావేశంలో బాధితులు




ఖమ్మం కరపత్రం ప్రతినిధి

ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి (పెద్దచెరువు) మత్స్య సహకార సొసైటీలో గత 12 ఏండ్లుగా జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని, వారసత్వ సభ్యత్వం పేరుతో వసూళ్లకు పాల్పడిన సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు, కమిటీని రద్దు చేయాలని బాధితులు సింగారపు వీరమల్లు, సింగారపు వీరభద్రం, లింగం సైదులు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... పందిళ్ళపల్లి (పెద్దచెరువు) మత్స్య సహకార సొసైటీలో సుమారు 149 మంది సభ్యులు ఉన్నారన్నారు. సొసైటీ అధ్యక్ష కార్యదర్శులుగా లింగబోయిన వెంకటేశ్వర్లు(బుజ్జి), షేక్ సైజాని, 9 మంది సభ్యులు ఉన్నారన్నారు. సొసైటీ 149 మంది సభ్యులలో సుమారు 48 మంది తండ్రులు చనిపోతే వారసత్వంగా వారి కొడుకులకు సభ్యత్వం పేరుతో రూ. 6వేల నుండి ఎక్కువ మొత్తంలో వసూలు చేసి సభ్యత్వం ఇవ్వకుండా మత్స్య శాఖ ఏడికి ఇతరులకు ఇచ్చామని 12 ఏళ్లుగా కాలయాపన చేస్తూ మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయమై మత్స్య శాఖ ఏడికి మూడుసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. గ్రీవెన్స్ లో కలెక్టర్కు ఫిర్యాదు చేశామని, కలెక్టర్ ఆదేశాలు కూడా మత్స్యశాఖ ఏడి బేఖాతర్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారసత్వ సభ్యత్వం పేరుతో నాలుగైదు లక్షలు, అదేవిధంగా కొత్త సభ్యుల పేరుతో 50 మంది దగ్గర రూ.50 వేల రూపాయలను పందిళ్ళపల్లి మత్స్య శాఖ సహకార సొసైటీ, మత్స్యశాఖ ఏడి సహకారంతోనే ఈ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గతంలో అక్రమాలకు పాల్పడిన ఏడి సస్పెండ్ అయిన అధికారులకు బుద్ధి రావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు విచారణ జరిపి న్యాయం చేయాలని బాధితులు వేడుకున్నారు.

# పశువుల అక్రమ రవాణా నియంత్రణకు జిల్లా ,రాష్ట్రాల సరిహద్దులో ఏడు చెక్ పోస్టులు ఏర్పాటు

- పశువుల రవాణా విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
...పోలీస్ కమిషనర్ సునీల్ దత్





ఖమ్మం కరపత్రం ప్రతినిధి

పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని జిల్లా, రాష్ట్రాల సరిహద్దులో ఏడు చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. శుక్రవారం పోలీస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. 24%ఇ%7 నిరంతర పర్యవేక్షణలో వుండేవిధంగా జిల్లా, రాష్ట్రాల సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక చెక్ పోస్టులలో పోలీసు, పశుసంవర్ధక శాఖ సిబ్బందితో షిఫ్ట్ ల వారిగా సమన్వయంతో పనిచేస్తాయని, పశువులను అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేస్తారని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందస్తు చర్యలలో భాగంగా పశువుల రవాణా విషయంలో వివాదాలు తలెత్తకుండా ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా జంతువుల అక్రమ రవాణా, గోవధ విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పదని అన్నారు.

ప్రధానంగా బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల రవాణా విషయంలో అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, చట్టవిరుద్ధంగా ఆవులు,దూడలను రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు.

పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) ఉండాలని స్పష్టం చేశారు. సరిహద్దు రాష్ట్రాల నుండి రవాణా అయ్యే పశువుల విషయంలోనూ నియమ, నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. సరైన పత్రాలు వారి వెంట ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి అనుమతించాలని, అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకోవాలని చెప్పారు.

పండుగల సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో సామాజిక మాధ్యమాల ద్వారా మత సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు మీడియా మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

అదేవిధంగా మతపెద్దలతో శాంతి సమీక్షా సమావేశాలు నిర్వహించి, భద్రతా పరంగా ఎలాంటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, మత సామరస్యంతో జరుపుకునేలా అవసరమైన చోట్ల ముందస్తుగా పటిష్టమైన పోలీసు బందోబస్తు, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

అదేవిధంగా అక్రమ రవాణా నియంత్రించేందుకు నిఘా విభాగం అప్రమత్తంగా వుంటుందని, చెక్ పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారి వాహనాలు సీజ్ చేస్తారని అన్నారు.

సరిహద్దు చెక్ పోస్టులు పాలడుగు (వైరా) భస్వాపూరం క్రాస్ రోడ్డు (కొణిజర్ల )హనుమాన్ తండా (కల్లూరు )వెంకటగిరి క్రాస్ రోడ్డు (ఖమ్మం రూరల్) సుబ్లేడ్ క్రాస్ రోడ్డు (తిరుమలాయపాలెం ) పాలేరు సింగరేణిపల్లి ప్లాజా (కూసుమంచి )వల్లభి (ముదిగొండ )

# వాహనదారులకు అలర్ట్.. మే 17న హైదరాబాద్ లో ట్రాఫిక్ ఆంక్షలు

కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి




పహల్గాం టెర్రరిస్ట్ ఎటాక్?కు ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా తిరంగా విజయ యాత్ర చేపట్టాని బీజేపీ పిలుపునిచ్చింది. హై కమాండ్ పిలుపు మేరకు తెలంగాణ బీజేపీ యూనిట్ శనివారం (మే 17) హైదరాబాద్?లో తిరంగా యాత్ర చేపట్టనుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్?లోని వాహనదారులకు నగర ట్రాఫిక్ పోలీసులు కీలక సూచనలు చేశారు. తిరంగా ర్యాలీ నేపథ్యంలో శనివారం (మే 17) సిటీలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు తెలిపారు. శనివారం (మే 17) సాయంత్రం 5.30 నుంచి 7.30 వరకు అంబేద్కర్ విగ్రహం, సచివాలయం జంక్షన్, సెల్లింగ్ క్లబ్, డీబీఆర్ మిల్స్, ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని వెల్లడించారు. ఈ సమయంలో పలు ప్రాంతాల్లో వాహనాలు దారి మళ్లించనున్నట్లు తెలిపారు. వాహనదారులు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని ట్రాఫిక్ అడిషనల్ సీపీ జోయల్ డేవిస్ కోరారు. ఈ తిరంగా ర్యాలీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర పార్టీల ప్రజా ప్రతినిధులు హాజరుకానున్నారు.

# చల్లా కృష్ణ ఇంట ఉప్పలమ్మ వేడుక - ముఖ్య అతిథిగా తుంబూరు దయాకర్ రెడ్డి





ఖమ్మం కరపత్రం ప్రతినిధి

59వ డివిజన్ (దానవాయిగూడెం)కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చల్లా కృష్ణ నివాసంలో ఉప్పలమ్మ వేడుక శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం మరియు సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి హాజరై, అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. చల్లా కృష్ణ కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపిన దయాకర్ రెడ్డి, వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. వేడుకకు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఉత్సాహభరితంగా సాగిన ఈ కార్యక్రమం పౌరాణిక సంప్రదాయాలకు నిదర్శనంగా నిలిచింది.

# భారతీయ జనతా పార్టీ దేశానికే శ్రీ రామ రక్షణ





దేవరుప్పుల కరపత్రం ప్రతినిధి

దేవరుప్పుల మండల కేంద్రం అక్షర గార్డెన్స్ లో జరిగిన ఈ సమావేశానికి బస్వ భాస్కర్ అధ్యక్షతన ఈనాటి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ గారు వారు మాట్లాడుతూ దేశాని రక్షణ ముమ్మాటికి బీజేపీ మాత్రమే పాకిస్తాన్ ఉగ్రవాదులు మన దేశ ప్రాంతం జమ్మూ కశ్మీర్ పహల్గం లో పర్యాటకుల మీద జరిగిన కాల్పులలో 26 మంది చనిపోగా తిరిగి 14 రోజులలో 9ఉగ్రవాదుల స్థావరాల మీద కాల్పులు జరిపి నెల మట్టం చేయడం జరిగింది అన్నారు రానున్న స్థానిక సంస్థ ఎలక్షన్ లలో సంసిద్ధం అయి ఉండాలి ప్రతి గ్రామంలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి అని దిశ నిర్దేశం చేశారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి ఉడుగుల రమేష్ గారు జిల్లా ఉపాధ్యక్షులు దేవర ఎల్లయ్య జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్ కుమార్ భాగాల నవీన్ రెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ రాజోజు నరసింహ చారి కొత్త సత్తిరెడ్డి , బీజేపి సీనియర్ లీడర్ దొడ్డి రమేష్ మరియు తిరుపతి నాయక్, చిలకాని శ్రీను, పన్నీర్ రాజు ,మూడ అన్వేష్ ,ఇల్లందుల భాస్కర్ బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.........

# రాజ్యాంగ పరిరక్షణ వేదిక నేలకొండపల్లి మండల చెరువు మాదారం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా మహబూబ్, హఫీజ్,నియామకం..



"నూతన కమిటీకి పలువురి శుభాకాంక్షలు..

ఖమ్మం కరపత్రం ప్రతినిధి

ముస్లిం మైనార్టీల హక్కుల సాధన కోసం రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ఫౌండర్,జాతీయ లిఅధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ సమక్షంలో నేలకొండపల్లి మండలం చెరువు మాధారం నూతన కమిటీ నియామకం జరిగింది... లిశు క్రవారం మస్జిద్ ఆవరణలో ఆర్ పీ వీ సంస్థ నూతన కమిటీ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులుగా మహబూబ్, హఫీజ్, గౌరవ సలహాదారులుగా నజీర్, ఉపాధ్యక్షులుగా హమీద్, సహాయ కార్యదర్శిగా అమీర్ పాషా,కోశాధికారిగా ........ నియమితులయ్యారని తెలిపారు.. ఈసీ సభ్యులుగా ఎస్కే రఫీ, హుస్సేన్, రజియుద్దీన్, నాగుల్ మీరా తదితరులను నియమించి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు..శుభాకాంక్షలు తెలిపిన వారిలో ముస్లిం మైనార్టీ నాయకులు, పాలేరు నియోజక వర్గ బాధ్యులు డాక్టర్ నజీరుద్దిన్, నేలకొండపల్లి మండల అధ్యక్షులు షేక్ సుభాని, పూర్వ సదర్ లు తదితరులున్నారు..